


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

శుక్రవారం 4 ఏప్రిల్ 2025 7 పేజీలు






# బంతి బంతికి బెట్టింగ్...

# కొంపలు కూల్చుతున్న క్రికెట్ మోజు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

- గ్రామీణ ప్రాంతాలకు వ్యాపించిన బెట్టింగ్
- ఏజెంట్ల ద్వారా పందేలు కాయిస్తున్న బుకీలు
- బెట్టింగ్ మత్తులో యువత చిత్తు
- లక్షల్లో సాగుతున్న బెట్టింగులు

ఐపీఎల్-
2025 సీజన్ ప్రారంభమైంది.
మొత్తం 74 మ్యాచ్‌లు, 60 రోజులు.. సందడే.. సందడి.. ఇలా మ్యాచ్ ప్రారంభమైందో లేదో అప్పుడే బుకీలు తెరపైకి వచ్చారు. బెట్టింగులు పెద్దఎత్తున సాగుతున్నాయి. ఆన్ లైన్ బెట్టింగ్ యాపులు యువత కొంపముంచుతున్నాయి. దేశవ్యాప్తంగా మార్చి 22 నుంచి ఇండియన్ ప్రీమియం లీగ్ (ఐపీఎల్) ప్రారంభమైంది. దీంతో బుకీలు ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలు,మేజర్ పంచాయితీల వైపు చూపు మొదలుపెట్టారు. బుకీలు నగరాలు, పట్టణాల్లో ఉండి గ్రామీణ ప్రాంతాల్లో ఏజెంట్ల ద్వారా పందాలు కాయిస్తూ కొంపలు ముంచుతున్నారు.

2లో..

### ఇందిరమ్మ ఇంటి నిర్మాణ

# పనులు వేగవంతం చేయాలి

## - జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ఇందిరమ్మ ఇండ్ల పనులను వేగవంతం చేసి, త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలని గురువారం సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సూచించారు. మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం వద్ద నిర్మిస్తున్న మోడల్ హౌస్ ను పరిశీలించారు. కన్నాపూర్ తండాలో ఇందిరమ్మ ఇండ్లకు కొబ్బరి కాయ కొట్టి, ముగ్గు పోశారు. పల్లె ప్రకృతి వ నం, డంపింగ్ యార్డులో ఎరువుల తయారీని పరిశీలించారు.



అనంతరం రామారెడ్డి డంపింగ్ యార్డ్ ను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. మండల కేంద్రంలో పారిశుధ్య పనులను సక్రమంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డిపిఓ మురళి, డి ఎల్ పి ఓ శ్రీనివాస్, మండల ప్రత్యేక అధికారి సంజయ్ కుమార్, హౌసింగ్ పీడీ విజయ్ పాల్ రెడ్డి, డిఆర్డిఏ పిడి సురేందర్, తహసిల్దార్ ఉమా లతా, ఎంపీడీవో తిరుపతి, ఎంఈఓ ఆనంద్ రావు, ఆర్ ఐ రవికాంత్, ఏపీఓ ధర్మారెడ్డి, వ్యవసాయ అధికారిని భాను శ్రీ, ఏపీవో ప్రసన్నకుమార్, తదితరులు పాల్గొన్నారు.



# మోసం లేకుండా తలవంచడమే నమస్కారం

### - శ్రీశ్రీశ్రీ మదవనంద సరస్వతి స్వామి

2లో..

**సూర్య మాక్లూర్**





# ఈవీఎం గోడౌన్ తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**సూర్య - మోపాల్**

నిజామాబాద్ నగరంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంత్ గురువారం తనిఖీ చేశారు. సాధారణ పరిశీలన పక్రియలో భాగంగా ఆయన గోడౌన్ కు వెల్లి సీళ్లను పరశీలించారు. గోడౌన్ వద్ద పోలీస్ బందో బస్తును తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సాత్విక్ తదితరులు ఉన్నారు.



# బంతి బంతికీ బెట్టింగ్.. కొంపలు కూల్చుతున్న క్రికెట్ మోజు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

**ఎలా నిర్వహిస్తారంటే....**

మెయిన్ బుకీలు మూడో కంటికి కనపడకుండా నగరాల్లో ఉంటారు. వీళ్లు గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో తమ ఏజెంట్లను నియమించుకుంటారు. ఈ ఏజెంట్లు బెట్టింగ్ కాసే వారిని గుర్తించి ఓ గ్రూపు తయారు చేస్తారు. ఇలా ప్రతి ఊరిలో నలుగురైదుగురు ఏజెంట్లు, సబ్ ఏజెంట్లు ఉంటారు. వీళ్లు బెట్టింగ్ కట్టేవారిని గుర్తించి వారితో వాట్సాప్ గ్రూపు ఏర్పాటు చేస్తున్నారు. మ్యాచ్ ఎవరు గెలుస్తారనే దగ్గర్నుంచి ప్రతి బంతికి పందెం కాస్తుంటారు. ఏ బాల్ కి ఎన్ని పరుగులు వస్తాయో, అవుటనో, వైడనో, నోబాల్ అనో ఇలా రకరకాలుగా బంతిబంతికీ పందెం ఉంటుంది. ఆ వివరాలను ప్రధాన బుకీ ఏజెంట్లకు పంపిస్తారు. వాళ్లు తమ వాట్సాప్ గ్రూపుల్లోకి పంపిస్తారు. ఏ బాల్ కి ఎంత బెట్టింగో చెబుతుంటారు. ప్రధాన బుకీలు ఏజెంట్లకు భారీ కమీషన్లు ఇస్తున్నారు. మరికొందరు నేరుగా కొన్ని కంపెనీలు నిర్వహించే బెట్టింగ్ యాప్‌లలో పందేలు కాస్తున్నారు. వీళ్లు ఎక్కడైనా భేటీ కావాలనుకున్నా ముందస్తు సమాచారంతో కలుస్తుంటారు. గ్రామీణ ప్రాంతాలలో ఇప్పుడిదో వ్యసనం అయింది. పోలీసులు ఎక్కడైనా పసిగడితే ఏమీ తెలియనట్టుగా పారిపోతుంటారు. ఇలా బెట్టింగుల మోజులో పడి అప్పుల ఊబిలో కూరుకుపోతున్న వారి సంఖ్య గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో బాగా ఎక్కువైందని, కొందరైతే చేసిన అప్పులు తీర్చలేక ఆత్మహత్యకు పాల్పడి తల్లిదండ్రులకు కడుపుకోత మిగులుచుతున్నారు. మరికొన్ని గ్రామాలలో ఏజెంట్లే అప్పులు ఇచ్చే వాళ్లను కూడా చూపిస్తుంటారు. వాళ్లు ఈ జూదగాళ్లకు డబ్బులు వడ్డీకి ఇస్తుంటారు. అప్పు తీర్చలేని వాళ్ల ఇళ్ల వద్దకు వెళ్లి గొడవ చేస్తుంటారు. ఎక్కడ పరువు పోతుందోనని తల్లిదండ్రులు ఆస్తులు అమ్మి అప్పులు తీరుస్తున్న సంఘటనలూ అనేకం ఉన్నాయి. గతంలో పట్టణాలకు మాత్రమే పరిమితమైన క్రికెట్ బెట్టింగ్ కొన్నాళ్లుగా గ్రామీణ ప్రాంతాలకూ వ్యాపించింది. కొంత మంది బుకీలు హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వంటి నగరాల నుంచే ఈ బెట్టింగ్ వ్యవహారాలను కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది.

**దారితప్పుతున్న యువత!**

క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడుతున్న వారిలో ఎక్కువగా యువత ఉన్నట్లు సమాచారం. ఎక్కువగా బెట్టింగ్‌లకు పాల్పడుతూ ఆర్థికంగా నష్టపోతున్నారని తెలుస్తోంది. కొంత మంది బెట్టింగ్‌లకు పాల్పడే వారు బంగారు ఆభరణాలను సైతం తాకట్టు పెడుతున్నట్లు సమాచారం. ఏది ఏమైనా బెట్టింగ్‌తో ఎంతో మంది ఆర్థికంగా చితికిపోతున్నారు. అంతేగాక మ్యాచ్‌ల సమయంలో వారి విలువైన సమయాన్ని వృథా చేసుకుంటున్నారు. గతంలో జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌లలో ఇలా బెట్టింగ్‌లకు పాల్పడుతున్న వారిని ఎవ్వరూ పట్టించుకోలేదు. బెట్టింగ్ రాజులపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని పలువురు కోరుతున్నారు.

### జై బాపు ... జైజై బాపు... జై భీమ్...ల

# జై సంవిధన్‌దాన్ కార్యక్రమనికి ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్

**సూర్య ఎరుగట్ల**

నిజామాబాద్ జిల్లాఏర్గట్ల మండల కేంద్రంలోని జై బాపు జై భీమ్ జై సంవిదాన్ కార్యక్రమం గురువారం రోజున ఏర్గట్ల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ పర్యవేక్షకులు ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్ బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ హాజరైనారు. అనంతరం ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల బతుకు కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగ లోని రిజర్వేషన్లు మతతత్వ పార్టీ అయినా బిజెపి మార్చాలని చూస్తుందని ప్రజల మధ్య కుల మత కల్లోలాలు సృష్టించలని,ఈ మతతత్వ పార్టీ వల్ల ఇప్పటికే దేశ ప్రజలు బడుగు బలహీనవర్గాల ప్రజలు తీవ్రంగా



నష్టపోయారని ఇది ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగం ద్వారానే చదువు, రిజర్వేషన్లు, ఉద్యోగాలు లభిస్తున్నాయని ఆయన గుర్తు చేశారు. అనంతరం తాళ్లరాంపూర్ మాజీ ఎంపిటిసి ఆడెం గంగా ప్రసాద్ మాట్లాడుతూ అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగాన్ని ఆర్టికల్ తో సహా వివరించారు. అంబేద్కర్ వ్రా సిన రాజ్యాంగం ముందుగా బీసీలకె రిజర్వేషన్ లు కల్పించారని, తర్వాత ఎస్సీ,ఎస్టీ,అగ్రవర్ణాల్లోని పేద ప్రజలకు రిజర్వేషన్లు ఉండాలని ఆయన వ్రాసిన రాజ్యాంగంలో వివరించారని తెలిపారు. కానీ రాజకీయ పార్టీలు వారి స్వార్థం కోరకు అంబేద్కర్ ఎస్సీ ఎస్టీలకు మాత్రమే రిజర్వేషన్ వ్రాశారని మిగతా వారికి అన్యాయం చేశారని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు శివన్నోళ్ళ శివకుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోమ దేవా రెడ్డి,కమ్మరపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోరిపల్లి లింగారెడ్డి,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దానం గంగా మోహన్, ఏర్గట్ల టౌన్ అధ్యక్షులు రెండ్ల రాజారెడ్డి,పార్టీ నాయకులు రేండ్ల రమేష్,ఆశి రెడ్డి హనుమంత్ రెడ్డి, వంకాయల వెంకటరెడ్డి, ఇరపట్నం భూమన్న, నందు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో సంక్షేమానికి పెద్ద పీట

**సూర్య మోర్తాడ్**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సంక్షేమానికి పెద్దపీట వేసిందని, ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్క పేద, నిరుపేదలు సంక్షేమ ఫలాలు పొంది ఎంతో సంతోషంగా ఉన్నారని ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ అన్నారు. మండలం పరిధిలో సాగుతున్న పాదయాత్ర గురువారం తో ముగిసింది. చివరి రోజున జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమం సుంకేట్, దొన్ పాల్, వద్యాట్, గాండ్లపేట్, మోర్తాడ్ లో పాదయాత్ర కొనసాగింది. గ్రామంలోని పద్మశాలి సంఘం వద్ద నిర్వహించిన సమావేశంలో బల్మూర్ వెంకట్ గ్రామస్థులనుద్దేశించి మాట్లాడారు. గత పది సంవత్సరాలు గా కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని బలహీనపరచడానికి శతవిధాలా ప్రయత్నం చేస్తుందన్నారు. ఇది ప్రజాస్వామ్యం పై దాడిగా భావిస్తున్నామని అన్నారు. ఢిల్లీ నుండి గల్లీ వరకు



ప్రజలను చైతన్య పరచడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముందుకేలుతుందన్నారు. రాష్ట్రం లో కులగణన చేసి బీసీ లకు రాజకీయంగా, విద్యాపరంగా, ఉద్యోగరీత్యా 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని, దృడ సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు. రైతులు పండించిన సన్నరకం వరి ధాన్యానికి క్వింటాలుకు 5 వందల బోనస్ చెల్లించి రైతు ప్రభుత్వం అని నిరూపించుకున్నామన్నారు. అనంతరం బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళుతుంటే ఓర్వలేని బిఆర్ఎస్, బిజెపి నాయకులు పనిగట్టుకుని అబద్ధపు ప్రచారాలతో పబ్బం గడుపుకుంటున్నారన్నారు. ఎస్ సి ఉప కులాల వర్గీకరణ పూర్తి చేయడం జరిగిందన్నారు. 25 లక్షల మంది రైతులకు రుణమాఫీ కింద బ్యాంకులలో 21 వేల కోట్ల రూపాయలు బ్యాంకు ఖాతాల్లో వేయడం జరిగిందన్నారు. ఇంతవరకు రుణమాఫీ పొందని రైతుల బ్యాంకుల్లో కొన్ని సాంకేతికమైన లోపాలు, ఇతరాత్ర కారణాల వల్ల రుణమాఫీ జరగలేదన్నారు. కొంత ఆలస్యమైన వారికి కూడా తొందరలోనే రుణమాఫీ జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ముత్యాల రాములు, గిర్మాజీ గోపి, మహిపాల్, నసీర్, డిసిసిబి డైరెక్టర్ మోత్కు భూమన్న, పర్స దేవన్న, కడపటి రాజేశ్వర్, గిర్మాజీ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## నాగన్న మెట్ల బాయిలో పూడికతీత పనులు ప్రారంభం

**సూర్య,లింగంపేట్**

లింగంపేట మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలో గల నాగన్న మెట్ల బాయిలో గురువారం పూడికతీత పనులు ప్రారంభించడం జరిగిందని ఎంపీడీవో నరేష్ తెలిపారు.డిఆర్డిఓ పిడి సురేందర్ ఆదేశానుసారం జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో భాగంగా కూలీల చేత మెట్ల బావిలో పేరుకుపోయిన మట్టిని తీయడం జరుగుతుందన్నారు.ఈయన వెంట ఎంపీఓ మలహరి,ఏపీవో నరేందర్,క్షేత్ర సహాయకులు కూలీలు ఉన్నారు.



## మోసం లేకుండా తలవంచడమే నమస్కారం

**సూర్య మాక్లూర్**

మోసం లేకుండా తలవంచడమే నమస్కారం అని మదవనంద సరస్వతి స్వామి పేర్కొన్నారు.మండలంలోని గుంజలి గ్రామంలో శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయ సమేత ద్వాజస్తంభ ప్రతిష్టాపన శ్రీశ్రీశ్రీ మాధవానంధ సరస్వతి స్వామి,శ్రీ బాలయోగి మంగి రాములు మహారాజ్ చేతుల మీదుగా గురువారం ఘనంగా నిర్వహించారు.ఉదయం 5 గంటల ఐదు నిమిషాల సమయంలో విగ్రహా ప్రతిష్ఠ జరిగింది.తదనంతరం ద్వాజా స్తంభ స్థిర ప్రతిష్టాపన,అవహిత దేవతాబలి ప్రధానము,ప్రాణ ప్రతిష్ట,మహా పూర్ణహుతి వంటి కార్యక్రమాలు జరిగాయి.భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీ మాధవానంధ సరస్వతి స్వామి మాట్లాడుతూ మందిరలు ఆధ్యాత్మికతను పెంచుతాయని అన్నారు.దేవాలయం పవిత్రమైనది ప్రశాంతత నెలకొల్పుతుందని పేర్కొన్నారు. భగవంతుని కృపతోనే అన్ని సాధ్యం అవుతాయని తెలిపారు. ఆర్మూర్ నియోజక వర్గ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి,ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జి వినయ్ కుమార్ రెడ్డి,మాజీ జడ్పి చైర్మన్ విట్టల్ రావు ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు.ఇందులో రామాలయ కమిటీ అధ్యక్షులు గోపు రంజిత్ కుమార్, అడెందర్,గంగయ్యా, కిరణ్, శేఖర్,ఒడ్డేనా, శంకర్, హన్మండ్లు, శ్రీనివాస్, సాయిలు, మహేష్, రాజు,ప్రసాద్,గంగాధర్, మహిళలు,యువకులు, తదితరులు,పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించిన ఎన్ సిసి బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్

**సూర్య కామారెడ్డి, జిల్లా ప్రతినిధి**




కామారెడ్డి ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల లో గురువారం 12వ తెలంగాణ ఎన్సిసి బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కర్నల్ విష్ణు పి.నాయర్ కళాశాల ఎన్సిసి యూనిట్ ను సందర్శించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. విజయ్ కుమార్, ఎన్సిసి ఏ.ఎన్.ఓ లెఫ్టినెంట్ డాక్టర్ ఏ.సుధాకర్ ఉన్నారు.కర్నల్ విష్ణు పి. నాయర్ ఎన్సిసి విద్యార్థులకు ఆర్మీ విషయాలపై అవగాహన కల్పించారు. ఎన్సిసి విద్యార్థుల జాతీయస్థాయిలో ప్రతిభ పాఠవాలు, ఆర్డీలలో విద్యార్థుల అసాధారణ ప్రతిభ గుర్తించిన అన్ని క్యాంప్ యూనిట్ లలో కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్సిసి విద్యార్థులు మెరుగైన ప్రదర్శన కనపరుస్తున్నందుకు ఏ.ఎన్.ఓ డాక్టర్ ఏ. సుధాకర్ ను ప్రత్యేకంగా అభినందించారు.

## యూవజన కాంగ్రెస్ అధ్యక్షునికి సన్మానం

**సూర్య,లింగంపేట్**



మండల యూవజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమితులైన బుర్ర రామకృష్ణ గౌడ్ ని గురువారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు బుర్ర నారగౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ దశరత్ నాయక్, టౌన్ ప్రసిడెంట్ ప్రసాద్ గౌడ్,వంజరి ఎల్లమయ్య, దూరిశెట్టి అశోక్,ఎదుల్,సలీమ్,మదర్ పాషా, తదితరులు పాల్కొన్నారు.

## ఉరి వేసుకొని వృద్ధురాలి ఆత్మహత్య

**సూర్య మాక్లూర్**

ఉరి వేసుకొని వృద్ధురాలి ఆత్మహత్య చేసుకున్న ఘటన చోటుచేసుకుంది.మాక్లూర్ ఎస్ఐ రాజశేఖర్ కథనం ప్రకారం మండలంలోని మాణిక్ భండారు గ్రామానికి చెందిన గబ్బికోన్నేర్ లక్ష్మీబాయి (76) అనే వృద్ధురాలు మోకాళ్ళ నొప్పులు భరించలేక ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.మృతురాలి కుమారుడు శివలాల్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

## తాళం వేసిన ఇంట్లో చోరీ

**సూర్య మాక్లూర్**

ఇంటికి తాళం వేసి పొలానికి వెళ్ళి వచ్చేసరికి ఇల్లు గుళ్ళ చేసిన ఘటన చోటుచేసుకుంది.పోలీసుల కథనం ప్రకారం మాదాపూర్ గ్రామానికి చెందిన పరసు దేవానందం అనే వ్యక్తి ఇంటికి తాళం వేసి తాళం చెవి బాత్రూమ్ పై పెట్టి పొలానికి వెళ్ళగా గుర్తు తెలియని దుండగులు తాళం తీసి ఇంట్లోకి చొరబడి 7 తులాల బంగారాన్ని దొంగిలించినట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.బాధితుడి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# శ్రీ రామ నవమి వేడుకలకు విస్తృత ఏర్పాట్లు

**సూర్య మోర్తాడ్**

మోర్తాడ్ మండల కేంద్రం లోని అత్యంత పురాతనమైన రామాలయంలో శ్రీరామ నవమి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు స్థానిక బద్దం వాడ ఆలయ కమిటీ, విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. పురాతన ఆలయం స్థానంలో కమిటీ ఆధ్వర్యంలో నూతన ఆలయ పునర్నిర్మాణం జరిగిన విషయం తెలిసిందే. ఈ సంవత్సరం స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బద్దం వాడ కమిటీ ఆధ్వర్యంలో నూతన రథ నిర్మాణం కూడా చేయించారు. దీంతో ఈ సంవత్సరం స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలని, అత్యంత వైభవ పేతంగా నిర్వహించేందుకు కమిటీ సభ్యులు ఏర్పాట్ల లో నిమగ్నమయ్యారు. ఈనెల 6 న



ఆదివారం ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 1.30 వరకు శ్రీ సీతారాములకు పంచామృతమూలచే కార్యక్రమాలు చేపట్టను న్నారు. శ్రీ రామనవమి పర్వదినాన ఉదయం ఆలయంలోని లక్ష్మణ, సహిత, సీతారా మచంద్ర, మూల విరాట్టులకు పంచామృత అభిషేకాన్ని వేద పండితుల ఆధ్వర్యంలో నిర్వహిస్తారు. అలంకరణ అష్టోత్తర పూజల అనంతరం భక్తులకు దర్శనాన్ని కల్పించనున్నారు. అభిజిత్ లగ్న ముహూర్తంలో ఎదుర్కొల్లు, సీతారాముల కళ్యాణోత్సవాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు పెద్ద ఎత్తున చేస్తున్నారు. అన్నదాన కార్యక్రమం అనంతరం ముత్తయిదువలు, సువాసినిల ఆధ్వర్యంలో మంగళ హారతులు, ఊరేగింపు, రథ ప్రతిష్ట, రథ హెూమం నిర్వహిస్తారు. తర్వాత స్వామివారి రథోత్సవాన్ని గ్రామ పురవీధుల గుండా ఊరేగింపుగా వెళ్లేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయ కమిటీ, గ్రామ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమ ఉత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని, కమిటీ సభ్యులు కోరుతున్నారు.

# సెంట్రల్ యూనివర్సిటీ భూముల జోలికి వస్తే రేవంత్ రెడ్డి ఖబర్దార్

## - BJYM జిల్లా శాఖ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

బీజేవైఎం జిల్లా శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం చేసిన బీజేవైఎం నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంలో జంతువులు సామాన్య మానవులు బ్రతకలేని స్థితిలో ఉన్నారు హైద రాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను కాపాడుకోవడం కోసం ఎన్ని ఉద్యమాలైనా చేస్తాం కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రన్ని పరిపాలిం చడంలో విఫలం అయ్యింది. కాంగ్రెస్ ప్రభుత్వంలో సాధు జంతువులు, సామాన్య మానవులు బతకలేని స్థితిలు ఉన్నాయని బీజేవైఎం జిల్లా అధ్యక్షులు నంది వేణు గారు మాట్లాడుతూ... రాష్ట్రంలో ప్రతి ఒక్కరు చూపు



హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లో జరుగుతున్న అన్యాయం వైపేనని, ఓవైపు విద్యార్థి సంఘాలు, ప్రతివక్షా నేతలు యూనివర్సిటీలో జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నిస్తే రేవంత్ రెడ్డి సర్కార్ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న తీరును ప్రజలందరూ గమనిస్తున్నారని, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల పైన రేవంత్ రెడ్డి ప్రభుత్వం లాఠీ ఛార్జ్ చేయడాని మరియు నిన్న జరిగిన లిచలో HCU కార్యక్రమంలో BJYM నాయకుల పట్ల పోలీస్ లు ప్రవర్తన విధానాని భారతీయ జనతా యువమోర్చా(BJYM) వ్యతిరేకించడం జరుగుతుంది. విశ్వవిద్యాలయం భూములను కాపాడుకోవాలి అదేవిధంగా పర్యావరణాన్ని మూగజీవాలను కాపాడుకోవడానికి ప్రయత్నిస్తున్న అమాయక విద్యార్థులపై లాఠీ చార్జ్ చేయడం పట్ల బాధ్యత వహిస్తూ రేవంత్ రెడ్డి గారు తక్షణమే బహిర్గత క్షమాపణచెప్పాలి అని BJYM జిల్లా అధ్యక్షుడు నంది వేణు డిమాండ్ చేశారు.

## చత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి

**సూర్య మోర్తాడ్**



మండల కేంద్రంలో బహుజన చక్రవర్తి చత్రపతి శివాజీ మహారాజ్ 345 వ వర్ధంతి సందర్భంగా డిఎస్-ఎస్ ఆధ్వర్యంలో ఫోటోకు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సంఘం అధ్యక్షులు రాజారాం మాట్లాడుతూ మనువాదుల గుండెల్లో సింహస్వప్నంలా నిలిచిన చక్రవర్తి చత్రపతి శివాజీ మహారాజ్ అని అన్నారు. అంతేకాకుండా రైతులకు ఎన్నో సంస్కరణలతో పాటు మహిళలకు సమాన హక్కులు కల్పించిన గొప్ప పోరాట యోధుడు అన్నారు. జూన్ 6 1674 న రాయఘడ్ కోటాలో వేద పఠనాల మధ్య శివాజీని క్షత్రియ రాజులందరికీ అధిపతిగా కీర్తిస్తూ 'చత్రపతి' అని బిరుదును ప్రకటించినట్లు తెలిపారు. 27 ఏళ్ల పాటు యుద్ధాలతో గడిపి హిందూ రాజులకు ఆదర్శంగా నిలిచారన్నా రు. సువిశాల మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పింది చత్రపతి శివాజీ అని స్పష్టం చేశారు. ధర్మాన్ని రక్షించుకోవడం కోసం ఎన్నో త్యాగాలకు సిద్ధమ య్యాడని, అందుకే భారతదేశంలో ప్రతి ఒక్కరు చత్రపతి శివాజీని దేవుడిలా కొలుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు ఏం. గంగాధర్, ప్రధాన కార్యదర్శి జాంబవ చామార్, సాగర్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన బీజేపీ నియోజకవర్గ నాయకుడు

**సూర్య- బాన్సువాడ**



బాన్సువాడ పట్టణంలోని సంగమేశ్వర్ కాలనీకి చెందిన చిదురవార్ సాయి నాథ్ అనారోగ్యానికి గురై హైదరాబాద్ ఒమేగా ఆస్పత్రిలో చికిత్స పొందుతు న్నారు. విషయం తెలుసుకున్న బీజేపీ బాన్సువాడ నియోజకవర్గ నాయకుడు శ్రీనివాస్ గార్గే ఆస్పత్రికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యుల్నిఅడిగితెలుసుకున్నారు.వారి పిల్లలకు రూ. 10 వేలు ఆర్థిక సహాయంఅందజేశారు.అధికారంలోఉన్నలేకపోయినానియోజకవర్గంలోని ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామన్నారు. ప్రతి పేదవారికి అండగా ఉంటామని, భారతీయ జనతా పార్టీ ప్రజా శ్రేయస్సు కోరే పార్టీ అని పేర్కొన్నారు.

## రాజీవ్ యువ వికాసం ద్వారా లక్షలాది మందికి ఉపాధి

**సూర్య- బిక్కనూర్**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రాజీవ్ యువ వికాసం ద్వారా రాష్ట్రంలో లక్షలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తు న్నామని, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగర్తి ప్రీతం చెప్పారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో రాజీవ్ యువ వికాస పథకంపై మండల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శివప్రసాద్, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, మండల పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు

## అకాల మరణం చెందిన మిత్రుని కుటుంబానికి ఎస్ఎస్సి మిత్రుల అపర్ణ హస్తం

**సూర్య బాల్కొండ**



పదవ తరగతి కలిసి చదువుకున్న మిత్రుడు చనిపోతే వారి కుటుంబానికి మిత్రులు మేమున్నామంటూ అపర్ణ హస్తం అందించారు బాల్కొండ పదవ తరగతి చదివిన మిత్రుడు బాల్కొండ మండలం ఇత్వార్పెట్ గ్రామానికి చెందిన ఎలిగేటి శివానంద్ 38 తండ్రి పేరు సాంబయ్య గత నెల క్రితం బ్రెయిన్ స్ట్రోక్తో అకాల మరణం చెందాడు శివానంద్ కు తల్లిదండ్రులు ఆరు సంవత్సరాల క్రితమే చనిపోయారు శివానంద్ పీజీ పూర్తి చేసి చిన్న ప్రైవేట్ ఉద్యోగం చేసేవాడు శివనందుకు పెళ్లై ఇద్దరు అబ్బాయిలు ఉన్నారు గత నెల క్రితం తీవ్రమైన తలనొప్పి ఉందని కుటుంబీకులకు చెప్పి పడుకున్నాడు పిల్లల తన తండ్రి లేపేందుకు ప్రయత్నించగా మిగతాజీవిగా పడి ఉన్నాడు ఆటోలో ఆర్మూర్ ఆసుపత్రి వైపు తరలిస్తుండగా అప్పటికే చనిపోయినట్లు నిర్ధారించుకున్నారు వాట్సప్ ద్వారా విషయం తెలుసుకున్న 10వ తరగతి మిత్ర బృందం ఈ వార్త విని దిగ్భంధానికి గురయ్యారు వారి కుటుంబానికి ఆసరాగా తమ వంతు సహాయం సహకారం అందించాలనుకున్నారు ఒక్క మెసేజ్ తోనే మిత్రబృందం కలిసి 40 వేల రూపాయలు వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు యువకుడి మరణం ఆ కుటుంబానికి తీరని లోటుగా మారింది రాజకీయ నాయకులు ఫౌండేషన్ సభ్యులు ఆర్థిక సహాయం అందించాలని వారి కుటుంబ సభ్యులు ప్రాధేయపడుతున్నారు.

## చలివేంద్రం కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీడీవో గంగాధర్

**సూర్య నిజాంసాగర్**



మండలంలోని సుల్తాన్ నగర్ గ్రామంలో చలివేంద్రం కేంద్రాన్ని ఎంపీడీవో గంగాధర్ గురువారం ప్రారంభించారు. వేసవి కాలం దృశ్య గ్రామ ప్రజలతోపాటు రోడ్డుపై ప్రయాణించే ప్రయాణి కులకు పాటు గ్రామ ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రం కేంద్రాన్ని గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ చలివేంద్ర కేంద్రం వేసవికాలం ఉన్నన్ని రోజులు కొనసాగుతుందన్నారు. రోడ్డుపై వెళ్లే ప్రయా ణికులకు సైతం దాహార్తిని తీర్చేందుకు ఉపయోగపడుతుందని బస్ స్టాప్ సమీపంలో ఈ చలివేంద్రం కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఎంపీడీవో గంగాధర్ తెలిపారు. ఈ చలివేంద్రం కేంద్రాన్ని ప్రజలు సద్విని యోగం చేసుకోవాలన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవి రాథోడ్, గ్రామస్తులు చాంద్ పాషా, జమాలుద్దీన్, షాదుల్, లతోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సాలూరాలో ఘనంగా దొడ్డి కొమరయ్య జయంతి

**సూర్య బోధన్**



నిజామాబాద్ జిల్లా సాలూరు మండలంలో గురువారం సాలూర ఎమ్మార్వో కార్యాలయంలో దొడ్డి కొమరయ్య 98వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. భూమి భుక్తి విముక్తి కోసం పోరాడిన తొలి తెలంగాణ అమరుడు దొడ్డి కొమరయ్య రజాకార్లకు, పెత్తందారుల జమీందారులకు వ్యతిరేకంగా రైతుల కోసం పోరాడినటువంటి వ్యక్తి దొడ్డి కొమరయ్య అని వక్తలు పేర్కొన్నారు. కార్యక్రమములో ఎమ్మార్వో శశి భూషణ్, పిఎసిఎస్ చైర్మన్ అల్లే జనార్ధన్, మందర్న మాజీ సర్పంచ్ రావుబాగంగాధర్, సహకార సంఘం అధ్యక్షులు దేవరావు, కురుమ సంఘం బోధన్ మండల అధ్యక్షులు మేడి రవి, సంఘం సభ్యులు శంకర్, సాయిలు, భూమన్న, వెంకట్, పటేల్ ప్రకాష్, శివ కుమా ర్, శివకాంత్, మేత్రి, పిరాజీ, సురేష్, నవీన్, సాయిలు, కురుమ కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ కు ఘన సన్మానం

**సూర్య- బిక్కనూర్**



రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగర్తి ప్రీతమ్ గురు వారం మండ ల కేంద్రానికి వచ్చిన సందర్భంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవర ణలో జిల్లా గ్రంథా లయ సంస్థ చైర్మన్ మద్ది చంద్ర కాంత్ రెడ్డి పూల బొకే ను ఇచ్చి శాలువా కప్పి ఘనంగా సత్కరించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మద్ది చంద్రకాంత్ రెడ్డి మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి రుణ సదుపాయం కల్పించాలని ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శివప్రసాద్, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు తుడుం జీవన్, పార్టీ నాయకులు ఉన్నారు

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని రామేశ్వర్ పల్లి కి చెందిన రెడ్డిగారి మధు సూదన్ రెడ్డి కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ కిడ్నీ మార్పి డి చికిత్సల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా, ముఖ్య మంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రెండు లక్షల రూపాయల చెక్కును గురువారం ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ బాధితుడికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, టీపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, డిసిసిబి మాజీ చైర్మన్ ఎడ్ల రాజిరెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తక్కల్ల బాపురెడ్డి నాయకులు పాల్గొన్నారు

# భీమ్‌గల్ లో ఫ్లెక్సీ వివాదం

**సూర్య,భీమ్‌గల్**

భీమ్‌గల్ లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ వివాదం నెల కొంది. వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణ కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కి చెందిన మైనారిటీ వారు రంజాన్ పండుగ సందర్భంగా ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ భాగ్య లక్ష్మి ఎంటర్ ప్రైజెస్ కు అడ్డంగా ఉందని తొలగించాలని షాప్ యజమాని ఫ్లెక్సీ లో ఉన్న వ్యక్తులను కోరడం జరిగింది. వారు మూడు రోజులు అయిన తొలగించక పోవడం తో దుకాణం యజమాని లక్ష్మి నారాయణ అక్కడ నుండి ఫ్లెక్సీ తీసివేయడం జరిగింది. ఫ్లెక్సీ తీసిన విషయం మనసులో పెట్టుకుని ఫ్లెక్సీ లో ఉన్న మైనారిటీ వారు ఇతరులతో కలిసి వచ్చి



బుధవారం రాత్రి షాప్ యజమాని లక్ష్మి నారాయణ పై దాడి చేశారు. ఈ విషయం తెలుసు కున్న బీజేపీ శ్రేణులు గురువారం ఉద యం పోలీస్ స్టేషన్ ఎదుట రోడ్డుపై బైటయి ంచారు. దాడి చేసిన వ్యక్తులపై కేసు నమోదు చేయడం తో పాటు యజమానిని చంపివేస్తా మని బెదిరిం పులకు గురి చేయడం కాకుండా బూతు లు మాట్లాడిన వారు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీజేపీ వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు సీఐ సత్యనారా యణ తెలిపారు. ఆర్మూర్ ఏసీపీ తో ఫోన్ ద్వారా బీజేపీ నాయకులతో మాట్లాడించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. తిరిగి ఇటువంటి సంఘటన లు జరుగకుండా చూస్తా మని పేర్కొనడంతో బీజేపీ శ్రేణులు శాంతించారు. ఎలాంటి సంఘటన లు జరుగకుండా ముందస్తు గా భీమ్‌గల్, కమ్మర్ పల్లి, ఎర్గట్ల ఎస్సై లు మహేష్, అనిల్ రెడ్డి, రాము ఆధ్వర్యంలో బందో బస్తు నిర్వహించడం జరిగింది.

## ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మండల మార్కెట్ కమిటీ చైర్మన్

**సూర్య కమ్మర్‌పల్లి**

కమ్మర్ పల్లి మండల కేంద్రంలోని కోనాపూర్ ఇనాయత్ నగర్, అమీర్ నగర్లలో తొలివిడతగా ఐకెపి ఆధ్వర్యంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం రోజున మండల మార్కెట్ కమిటీ పాలేపు నర్సయ్య ప్రారంభించారు. త్వరలో మిగతా సెంటర్లను కూడా వరుస క్రమం లో ప్రారంభించడం జరుగుతుందని రైతు లకు సంబంధించిన చివరి గింజ వరకు మొత్తం ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఏ ఒక్కరు కూడా దళారులకు అమ్మి మోసపోవద్దని సూచించారు.వరి ధాన్యం సంబందించిన ధర ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలకు 2,320 రూపాయలు



బి గ్రేడ్ ధాన్యానికి 2300 చొప్పున చెల్లించడం జరుగుతుందని అదేవిధంగా సన్న రకం ధాన్యానికి బోనస్ కూడా 500 చొప్పున చెల్లించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కొనసముందర్ సొసైటీ చైర్మన్ బాపురెడ్డి, వైస్ చైర్మన్ రాజన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకేట రవి, ఐకెపి ఏపియం కుంట గంగాధర్, డైరెక్టర్లు జైడి శ్రీనివాస్, బానవత్ రాములు, నాయకులు ఉప్పులూరు దేవేందర్ పటేల్, అనిల్, రమేష్ , నరసయ్య, రూపాగౌడ్, హనుమండ్లు, క్యాతం గంగారెడ్డి, సీసీ Siva వర్గం శ్రీనివాస్ పీరియా, అమీర్ నగర్ ఇనాయత్ నగర్ కోనాపూర్ గ్రామాల వీడిసి పెద్దలు రైతులు మహిళలు పాల్గొన్నారు.

## పౌర కు చేరుకున్న మహా పాదయాత్ర

**బాన్సువాడ**

బాన్సువాడ నియోజకవర్గం నస్రుల్లాబాద్ మండలం నుంచి 18 మంది సేవాలాల్ మహారాజ్ మాలధార లు మహారాష్ట్రలోని వాషిం జిల్లా లో గల పౌరా దేవి (బంజారా కాశి) కి గత నెల 26 నుంచి మహా పాదయాత్ర ను ప్రారంభించారు. దాదాపుగా 300 కిలోమీటర్లు కాళ్లకు చెప్పులు లేకుండా బయలుదేరి తొమ్మిది రోజులపాటు సాగిన ఈ మహాపాదయాత్ర గురువారం పౌర దేవి ఆలయానికిచేరుకోవడం జరిగింది ఈ పాదయాత్రలో నస్రుల్లాబాద్ మండ లం సంగం గ్రామం నుంచి సునిల్ రాథోడ్ పాల్గొన్నారు ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఎంతో భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్ష ఉంటూ రోజుకు కేవలం ఒక పూట మాత్రమే ఆహారాన్ని సేవించి సేవాలాల్ నామస్మరణతో సాగిన పాదయాత్ర నేడు పౌరా దేవికి చేరుకోవడం జరిగిం దని తెలిపారు . ఈనెల 6 తేదీ శ్రీరామ నవమి సందర్భంగా మాల విధారణ ఉంటుందన్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవనం సాగించాలన్నదే పాదయాత్ర సంకల్పం అన్నారు.



## ఏప్రిల్ 31 వరకు ఎల్ఆర్ఎస్ రాయితి -లింగంపేట ఎంపీడీవో నరేష్

**సూర్య,లింగంపేట్**

ఎల్ఆర్ఎస్ రాయితీని ప్రభుత్వం ఏప్రిల్ 31 వరకు పొడిగించిందని ఇట్టి అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని లింగంపేట్ ఎంపీడీవో నరేష్ పేర్కొన్నారు.ఆయన గురువారం లింగంపేట విలేక రులకు ఒక ప్రకటనలో తెలిపారు. అక్రమ లేఅవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి తెలంగాణ ప్రభుత్వం మళ్లీ ఒకసారి 25 శాతం సబ్సిడీ అవకాశం కల్పించిందన్నారు.పెండింగ్ ఎల్ఆర్ఎస్ ఉన్న వ్యక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో తెలిపారు.



### బొంపల్లి సబ్ స్టేషన్లో కొత్త బ్రేక్ అప్ ను

## ప్రారంభిస్తున్న ఎస్ ఈ శ్రవణ్ కుమార్

**- అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్ అందించేందుకు కృషి**

**సూర్య కామారెడ్డి/సదాశివనగర్**

ఎటువంటి అంతరాయం లేకుండా మెరుగైన విద్యుత్ అందించేందుకు చర్యలు చేపడుతు న్నామని విద్యుత్ శాఖ సూపరిటెండెంట్ ఇంజనీర్ (ఎస్ ఇ )శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు. గురువారం భూంపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ ఉపకేంద్రం లో ఆయన నూతన బ్రేకర్ ను ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొంపల్లి సబ్ స్టేషన్ లో ఇదివరకు రెండు ఫీడర్లకు కలిపి ఆన్ ఆఫ్ చేసే ఒకే బ్రేకర్ ఉండేదని తెలిపారు. దీంతో విద్యుత్ సరఫరాకు తరచూ అంతరాయం ఏర్పడటంతో నూతన బ్రేకర్ ను ఏర్పాటు చేసి విద్యుత్ అంతరాయ సమస్యను పరిష్కరించామ న్నారు. ఈ కార్యక్రమంలో డి ఈ కళ్యాణ్ చక్రవర్తి,సదాశివ నగర్ ఏఈ గంగాధర్, లైన్మెన్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి..

**సూర్య- నవీపేట్**

ప్రమాదవశత్తు గోదావరి నదిలో పడి ఊపిరాడక వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో వెలుగు చూసిందని ఎస్సై వినయ్ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం నాళేశ్వర్ గ్రామానికి చెందిన గోనెవార్ గంగాధర్ (49) రోజు చేసే కూలి పనిలో భాగంగా గురువారం గ్రామానికి చెందిన కిషన్ అనే వ్యక్తి తన పొలములో నీరు పెట్టడానికి కూలి పని నిమిత్తం గంగాధర్ ను పిలవగా గంగాధర్ పొలానికి వెళ్లి చూడగా గోదావరిలో గల బోరు మోటర్ పనిచేయకపోవడంతో సరిచేయడానికి గోదావరి నదిలోకి దిగిన గంగాధర్ కాలుజారి నదిలో పడి బురద మట్టిలో ఇరుక్కొని ఊపిరాడక మృతి చెందా దని తెలిపారు. భార్య చాయ ఫిర్యాదు మేరకు పంచనామ నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.



## ప్రశంస పత్రం అందుకున్న మున్సిపల్ కమీషనర్

**సూర్య,భీమ్‌గల్**





భీమ్‌గల్ మున్సిపల్ కమీషనర్ గోపు గంగాధర్ గురువారం ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. స్టేట్ లెవెల్ లో ఆస్తి పన్ను వసూళ్ల లో 77.63 శాతం వసూలు చేసినందుకు గాను ప్రశంస పత్రం అందుకున్నారు. హైదరాబాద్ లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కార్యాలయంలో స్టేట్ లెవెల్ మున్సిపల్ కమీషనర్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో భీంగల్ మున్సిపాలిటీ కి పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ సంచాలకులు శ్రీదేవి చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకోవడం జరిగింది. ప్రశంస పత్రం రావడానికి కారణం అయిన మున్సిపల్ అధికారులకు, సిబ్బంది కి కమీషనర్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రశంస పత్రం రావడం సంతోషంగా ఉందని, మున్సిపల్ అభివృద్ధి కి మరింత బాధ్యతగా పని చేస్తామని ఈ సందర్భంగా కమీషనర్ అన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలి

**- నియోజకవర్గ ఇంచార్జి వినయ్ కుమార్ రెడ్డి**

**సూర్య మాక్లూ ర్**

మండలంలోని చిక్లి గ్రామంలో గురువారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ పరిధిలోని వరి కొనుగోలు కేంద్రాన్ని ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జి వినయ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా వినయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దళారులకు పంటను అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం రైతులకు మద్దతు ధర వరికి సన్నకు రు.2300,దొడ్డకు 2320 రూపాయలు అలాగే ప్రభుత్వం కేటాయించిన 33 రకాల సన్నలకు రు.500 బోనస్ అదనంగా పొందాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విండో చైర్మెన్ అశోక్,మాజీ విండో చైర్మెన్ దయాకర్ రావు,విండో వైస్ చైర్మన్ శేఖర్,డైరెక్టర్ ప్రసాద్,కాంగ్రెస్ నాయకులు దామోదర్, భరత్, విఠల్, గంగాధర్, షబ్బీర్, శ్రీదర్, రమేష్, రైతులు,తదితరులు పాల్గొన్నారు.



## జై బాపు.. జై భీం.. జై సంవిధాన్ కార్యక్రమం

**సూర్య,భీమ్‌గల్**

భీమ్‌గల్ మండల కేంద్రంలో జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్.. కార్యక్రమంలో బాల్కొండ నియోజ కవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్, కార్యక్రమ పర్యవేక్షకులు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని బలహీనపరచాలని చూస్తుందని ప్రజాస్వామ్యంపై దాడి చేస్తుందని రాజ్యాంగ పరిరక్షణ కొరకు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకత్వం పిలుపుతో ఢిల్లీ నుంచి గల్లీ వరకు ప్రజలను చైతన్యం చేయడమే లక్ష్యంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బోధిరే స్వామి,డిసిసి డెలిగేట్ కుంట రమేష్,జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు నాగేంద్రబాబు,పట్టణ అధ్యక్షుడు జేజే నర్సయ్య,ఎస్సీ సెల్ అధ్యక్షుడు పర్స అనంత రావు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లెల లక్ష్మణ్ ,నల్లూరి శ్రీనివాస్,కార్యకర్తలు పాల్గొన్నారు



## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**సూర్య నిజాంసాగర్**

మండలంలోని అచ్చంపేట ప్రాథమిక వ్యవసాయ సంఘం పరిధిలోని నర్సింగ్ రావు పల్లి, గోర్గల్ గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సహకార సంఘం అధ్యక్షులు నరసింహారెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుగాలం శ్రమించి కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలన్నారు. ధాన్యాన్ని ప్రైవేటు దళారులకు తక్కువ ధరకు విక్రయించి నష్టపోవద్దని రైతులకు సూచించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ పట్లోళ్ల దుర్గారెడ్డి, సహకార సంఘ మాజీ అధ్యక్షులు మోహన్ రెడ్డి, విట్టల్ గౌడ్, కాశయ్య,రామా గౌడ్, అజ్జం దుర్గయ్య, జగన్, సాయ గౌడ్, సాయిలు, మానిటరింగ్ అధికారి కరుణాకర్ రెడ్డి, సంఘ కార్యదర్శి సంగమేశ్వర్ గౌడ్, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు,



# పిసిసి ఆదేశాల మేరకుజై బాపు,జై భీమ్,జై సమావిధన్‌యాత్ర

## - డిసిసి అధ్యక్షులు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి 04**

ఏఐసీసీ. పీసీసీ. మరియు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ గారి ఆదేశాల మేరకు జై బాపు . జై భీమ్. జై సంవిధాన్. ప్రచారం ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ. కామారెడ్డి పట్టణ కేంద్రంలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర 3 వ వార్డు లో డిసిసి అధ్యక్షులు కైలా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మరియు కామారెడ్డి మండల అధ్యక్షుడు గూడెం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో షాబ్దీపూర్ క్యాసంపల్లి. ఇస్రోజివాడి గ్రామాల్లో జై బాపు. జై భీమ్. జై సంవిధాన్ అభియాన్. కార్యక్రమాన్ని ప్రతిజ్ఞ బూని వార్డు లో ఈంటింటికి తిరుగుతూ ప్రజలకు వివరిస్తూ పాదయాత్ర నిర్వహించారు ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో కైలా శ్రీనివాసరావు మరియు గూడెం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై కేంద్ర హెూం మంత్రి అమిత్ షా పార్లమెంటులో అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గాను కాంగ్రెస్ పార్టీ దేశ వ్యాప్తంగా జై బాపు జై భీమ్. జై సంవిధాన్ . అనే కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రారంభించింది ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అంబేద్కర్‌ను అవమానిస్తూ, రాజ్యాంగాన్ని కించపరిచేలా బీజేపీ-ఆర్ఎస్ఎస్‌లు ఏవిధంగా వ్యవహరిస్తున్నాయో ప్రజలకు తెలియజేయడానికే ఈ కార్యక్రమం చేపట్టాం ప్రతి వాడవాడలో ఇంటింటికి మన రాజ్యాంగ అవశ్యకతను తెలుపుతూ మహాత్మా గాంధీ. అంబేద్కర్ . రాజ్యాంగాన్ని .చేత పట్టుకొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరకంగా నిరసనలు తెలిపి ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నాంగాంధేయ మార్గంలో ఊరురా పాదయాత్ర లో జాతీయ జెండా తో మహాత్మా గాంధీ చిత్ర పటం అంబేద్కర్ చిత్రపటం భారత రాజ్యాంగం ప్రదర్శించి నిరసన వ్యక్తం చేస్తున్నాం. రాజ్యాంగాన్ని రక్షించుకుంటేనే దేశమనగడ సాధ్యం అన్నారు కేంద్రంలోని బిజెపి రాజ్యాంగ విలువలను కాలరాస్తూ మనువాద రాజ్యాంగాన్ని తీసుకురావాలని ప్రయత్నిస్తుందన్నారు మతవాదుల నుండి దేశాన్ని కాపాడుకోవాలంటే



మరోసారి గాందేయ మార్గంలో జై బాపూ జై భీమ్ జై సంవిధాన్ అభియాన్. పేరుతో గ్రామ గ్రామాన పాదయాత్రలు చేపట్టి భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు.గ్రామంలో కరపత్రాలు పంపిణీ చేశారుఅంబేద్కర్ గొప్పతనాన్ని చాటి చెప్పి మన భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి అని కార్యక్రమంలో పాల్గొన్న వాళ్ళందరూ ప్రమాణం చేశారుఈకార్యక్రమములో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పండ్ల రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోనె శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి కారంగుల అశోక్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మి రాజా గౌడ్ .నిమ్మ మోహన్ రెడ్డి.మైనార్టీ సెల్ సిరజ్, బిమని బాలరాజ్. కొలిమి భీమ్ రెడ్డి. వార్డు మాజీ కౌన్సిలర్ పోదర్ల రాజు, పిడుగు మమత సాయిబాబు, మాజీ కౌన్సిలర్ కన్నయ్య, తెజాపు ప్రసాద్, పీప్పిరి చందు, సాయిలు,కిరణ్, సత్యం, జాకీర్, జావిద్, సన్ని మహిళలు వార్డు ప్రజలు పాల్గొన్నారు.



# లొద్ది రామన్న కల్యాణ మహొత్సవం

**సూర్య,భీమ్‌గల్**



భీమ్‌గల్ మండలం పిప్రి గ్రామ శివారు లోని పచ్చని అడవిలో కొలువైన శ్రీ సీతా రాముల వారి కళ్యాణ మహొత్సవం ( లొద్ది రామన్న జాతర ) ఈ నెల 6న జరగనుంది. గ్రామానికి సుమారు ఎనిమిది కిలోమీటర్ల దూరంలో ప్రకృతి సోయగాల మధ్య వెలసిన అందాల రాముడుకి ప్రతి యేటా గ్రామానికి చెందిన వీడీసీ, దేవస్థాన కమిటీ, యూత్ సభ్యుల ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహిస్తారు. ప్రతి యేటా రాము లోరి కల్యాణ మహొత్సవం కనులరా విక్షించేందుకు మండలం లోని వివిధ గ్రామాల నుండి భక్తులు లొద్ది ఆలయానికి చేరుకుంటారు.

### ఉత్సవాల వివరాలు

5 న పిప్రి గ్రామం నుండి లొద్ది వరకు శ్రీ సీతా రాముల ఉత్సవ విగ్రహాల ఊరేగింపు, అఖండ దీపారాధన, ధ్వజారోహణము, గరుడ పటాదివాసము, 6 న ఉదయం అభిషేకం, శ్రీ సీతా రాముల కళ్యాణం, హావనము, పూర్ణహుతి, అన్నదానం, 7 న పుష్కరిణి పై డోల సేవ, సాయంత్రం గ్రామానికి స్వామి వారి ఉత్సవ విగ్రహాల తిరుగు పయనము ఉంటుంది.లొద్ది రామన్న జాతరకు భీమ్‌గల్న్యావనంది,రహత్ నగర్ గ్రామాల నుండి ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపనుంది.



# రైతును రాజు చేయడమే ప్రభుత్వ ఉద్దేశం..

## - పిఎసిఎస్ చైర్మన్ శైలేష్ కుమార్..

**సూర్య- నవీపేట్**

రైతును రాజు చేయడమే తెలంగాణ ప్రభుత్వ ఉద్దేశమని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నాగేపూర్ చైర్మన్ శైలేష్ కుమార్ అన్నారు. పిఎసిఎస్ నాగేపూర్ పరిధిలో గల నాగేపూర్ రైతువేదిక వద్ద పాలకవర్గ సభ్యులతో కలిసి చైర్మన్ శైలేష్ కుమార్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని రాష్ట్ర ప్రభుత్వం సన్న రకం వరి ధాన్యానికి 500 రూపాయల బోనస్ ను అందజేస్తుంది కాబట్టి కచ్చితంగా నాణ్యమైన ప్రతి గింజను రైతులందరూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించి. మద్దతు ధరతో పాటు ప్రభుత్వం అందజేసే బోనస్ ను పొందాలని కోరినారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ నీలం సాయిలు, మండల వ్యవసాయ అధికారి నవీన్ కుమార్, ఏఈఓ వినోద్, రైతులు మహేష్, మహిపాల్, వసంత్ పాలకవర్గ సిబ్బంది రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ స్వాములు భిక్షాటన

**సూర్య రెంజల్**

మండల కేంద్రంలోని హనుమాన్ మాల ధరించిన స్వాములు గురువారం భిక్షాటన కార్యక్రమాన్ని చేపట్టారు. గత కొన్ని సంవత్సరాల నుండి హను మాన్ మాల ధరించిన స్వాములు శ్రీరామనవమిని మరియు హనుమాన్ జన్మనోతవాన్ని పురస్కరించుకొని అన్న ప్రధాన కార్యక్రమాలను చేపట్టే దానిలో భాగంగా స్వాములు శ్రీరామ జయరామ జయ జయ రామ అంటూ గ్రామంలోని ప్రధాన గృహాలకు వెళ్లి భిక్షాటన చేపట్టారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ మాలధార స్వాములు పాల్గొన్నారు.



# అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

## - మే నెలలో బోధన్‌లో రాష్ట్ర సదస్సు

**సూర్య బోధన్**

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, మే 24 నుండి 26 తేదీల్లో బోధన్ పట్టణంలో వికలాంగుల చట్టాలు -సంక్షేమ పథకాలపై రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నామని ఎన్‌పిఆర్‌డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు యం బస్వరాజు పాటిల్ తెలిపారు. గురువారం వికలాంగుల హక్కుల జాతీయ వేదిక నిజామాబాదు జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు గైని రాములు అధ్యక్షతన బోధన్ పట్టణంలోని టిటిడి కల్యాణ మండపంలో జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడుతూ వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందుతుందని అన్నారు. 16నెలల పాలనలో వికలాంగులకు ఇచ్చిన ఎ ఒక్క హామీని ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. 16నెలల కాలంలో రాష్ట్రంలో 1,98,426 మంది ఆసరా పెన్షన్స్ రద్దు అయ్యాయని, ఇందులో 24378 మంది వికలాంగులు ఉన్నారని అన్నారు. రద్దు చేసిన పెన్షన్స్ వెంటనే పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు. మే 24-26 తేదీల్లో బోధన్ పట్టణంలో రాష్ట్ర సదస్సు వికలాంగుల చట్టాలు సంక్షేమ పథకాలపై మే 24-26 తేదీల్లో బోధన్ పట్టణంలో రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నామని అడివయ్య తెలిపారు. రాష్ట్ర సదస్సుకు 33 జిల్లాల నుండి 500 మంది ప్రతినిధులు హాజరు అవుతున్నారని అన్నారు. రాష్ట్ర సదస్సు నిర్వహణ కోసం ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు యం బస్వారాజ్, జిల్లా అధ్యక్షులు గైని రాములు, జిల్లా కార్యదర్శి యేశాల గంగాధర్, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.కె. నజీర్, ఎన్‌పిఆర్‌డి మహిళా విభాగం రాష్ట్ర కమిటీ సభ్యులు లక్ష్మి, భాను, జిల్లా నాయకులు సంగప్ప, రాజారెడ్డి, రాజయ్య, చంద్, శాంఖర్, రాజు, లకన్ సింగ్, కృష్ణ, గంగోత్రి, రాజేశ్వరి, శ్రీకాంత్, యం గంగాధర్, పి భూమయ్య లతో పాటు తదితరులు పాల్గొన్నారు.




# వార్షిక పరీక్షలకు సర్వం సిద్ధం

## - మండల విద్యా వనరుల అధికారి

**సూర్య- బిక్కనూర్**

ఈనెల తొమ్మిదవ తేదీ నుండి ఒకటవ తరగతి నుండి 9వ తరగతి విద్యార్థులకు నిర్వహించనున్న వార్షిక పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు, మండల విద్యా వనరుల అధికారి రాజా గంగారెడ్డి చెప్పారు. గురువారం మండలంలోని బాగీర్తి పల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను, అలాగే బక్క తండా ప్రాథమిక పాఠశాలలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ వార్షిక పరీక్షలు దగ్గర పడ్డ నేపథ్యంలో విద్యార్థిని విద్యార్థులు చక్కగా చదువుకొని పై చదువులకు వెళ్లాలని సూచించారు.

# వాహనాలను తనిఖీ చేసిన పోలీసులు

**సూర్య రెంజల్**

వాహనదారులకు సంబంధించిన ధ్రువ పత్రాలను మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లను చేసినట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. మండలంలోని సాటపూర్ చౌరస్తాలో గురువారం వాహనాలను తనిఖీ చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు వాహనదారులకు సంబంధించిన లైసెన్సు ధృపత్రాలు మరియు హెల్మెట్ మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులను తనిఖీల్లో చేపట్టినట్లు తెలిపారు. ద్విచక్ర వాహనాలను మైనర్ లకు ఇవ్వకూడదన్నారు. నడిపినట్లయితే తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు కూడా తీసుకోవడం జరుగుతుందన్నారు. తనిఖీ నిర్వహణలో పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# నాణ్యమైన వరి ధాన్యానికి ప్రభుత్వం మద్దతు ధర కల్పిస్తుంది

## - ఏపిఎం శ్రీనివాస్

**సూర్య,లింగంపేట్**

నాణ్యమైన వరి ధాన్యానికి ప్రభుత్వం మద్దతు ధర ఇస్తుం దని కొనుగోలు కేంద్రాల్లో నాణ్యమైన వరిని కొనుగోలు చేయాలని ఐకెపి ఎపిఎం చామంతుల శ్రీనివాస్ కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు సూచించారు. ఆయన గురువారం లింగంపేట్ మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో వరి ధాన్యం నిర్వాహకులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి క్వింటాలుకు 2320 రూపాయలు ఏ గ్రేడ్ కు, 23 వందలు బి గ్రేడ్ కు,సన్న రకానికి 5 వందల బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు.వరి ధాన్యం 17 శాతం లోపు ఉండే విధంగా వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలి అన్నారు.కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు.మండలంలో ఇప్పటివరకు ఐకెపి నుండి కొనుగోలు కేంద్రాలు 5 ఉండేవి ప్రస్తుతం 21 కేంద్రాల్లో కొనసాగుతున్నట్లు తెలిపారు.

# రాష్ట్ర మహాసభను విజయవంతం చేయండి

## - సి పి ఐ (ఎం ఎల్) మాస్ లైన్ సంయుక్త జిల్లాల నాయకులు జి.కిషన్ పిలుపు

**సూర్య మోర్తాడ్**

ఈ నెల 5 న నారాయణపేట్ లో జరిగే, తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయితీ వర్కర్స్ యూనియన్ ( టియుసిఐ అనుబంధం) రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలని, సి.పి.ఐ (ఎంఎల్ ) మాస్ లైన్ సంయుక్త జిల్లాల నాయకులు జి. కిషన్ అన్నారు. మోర్తాడ్ మండల కేంద్రంలో గురువారం రాష్ట్ర మహా సభకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించి, కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ నిజామాబాద్ రూలర్ కామారెడ్డి సంయుక్త జిల్లాల నాయకులు జి. కిషన్ మాట్లాడారు. తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ( టియుసిఐ అనుబంధం) గ్రామపంచాయతీ కార్మికులకు అండగా నిలిచి, వాళ్లు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం ఎన్నో పోరాటాలు చేసినట్లు తెలిపారు. పంచాయితీ కార్మికుల పక్షాన న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఉద్యమించమన్నారు. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 5 న నారాయణపేట్ జిల్లా కేంద్రంలో రాష్ట్ర రెండవ మహాసభలు నిర్వహించనున్నట్లు చెప్పారు. గత పోరాటాలను సమీక్షించుకొని, భవిష్యత్తు కార్యచరణ రూపొందించుకోబోతున్నట్లు స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 12 వేల 769 గ్రామపంచాయతీల్లో సుమారు 60 వేల మంది పంచాయితీ కార్మికులు మల్టీపర్పస్ విధానంలో పనిచేస్తున్నారన్నారు. వీరికి జీతభత్యాలు నెలకు కేవలం 9500 /- రూపాయలు మాత్రమే



ఇస్తున్నారన్నారు. అట్టి డబ్బులు కూడా నెల నెల ఇవ్వటం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం గ్రామపంచాయతీ కార్మికులకు చెల్లిస్తున్న 9500/- రూపాయల జీతం తో ఆ యొక్క కార్మికుని కుటుంబం ఎలా బ్రతుకుతుందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రస్తుతం చెల్లిస్తున్న జీతభత్యాలు గ్రామపంచాయతీ కార్మికులకు ఏ కోశాన సరిపోవు అన్నారు. గతంలో టిఆర్ఎస్ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం తక్కువ వేతనాలు చెల్లించి గ్రామ పంచాయితీ కార్మికుల శ్రమను దోసుకుంటున్నారని విమర్శించారు. గ్రామపంచాయితీ లో పనిచేస్తున్న వర్కర్స్ అత్యంత పేదవారని, సామాజికంగా వెనుకబడ్డ వర్గాల వారని తెలిపారు. ఇలాంటి వారికి చేయూతనిచ్చి ఆ కుటుంబాలు అభివృద్ధి చెందే విధంగా కృషి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని అన్నారు. జీవో నెంబర్ 60 ప్రకారం సుమారు 22 వేల కు పైగా గ్రామ పంచాయితీ వర్కర్స్కు కు జీతాలు పెంచి అమలు చేయాలని డిమాండ్ చేశారు. మల్టీ పర్పస్ జీవో 51 ని రద్దు చేసి, గ్రామ పంచాయితీ లో పనిచేసే ప్రతి కార్మికునికి పిఎఫ్, ఈఎస్ఐ ,10 లక్షల ఇన్సూరెన్స్ తో పాటు చట్టాలను కచ్చితంగా అమలు చేయాలన్నారు. సాధారణ మరణానికి 5 లక్షలు ఇవ్వాలని కోరారు. గ్రామపంచాయతీ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు అన్ని రకాల సెలవులు అమలు చేయాలన్నారు. నెలల తరబడి జీతాలు ఇవ్వకపోవడం రాష్ట్ర ప్రభుత్వానికి తగదని అన్నారు. ప్రతి నెల ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా గ్రామపంచాయతీ కార్మికులకు కూడా నెల నెల వేతనాలు వ్యక్తిగత అకౌంట్లో జమ చేయాలన్నారు. గ్రామపంచాయితీ లతో పాటు గ్రామాల ప్రజలు నేడు శుభ్రతతో, ఆరోగ్యంగా, అంటూ వ్యాధులు సోకకుండా ఉంటున్నారంటే అది కార్మికుల శ్రమ వలనే అనేది ప్రభుత్వం గుర్తించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారులకు, భూస్వామ్య వర్గాలకు అధిక లాభాలను దోచిపెట్టె విధానాన్ని పెంపొందించడం కోసమే 29 చట్టాలను రద్దు చేసిందన్నారు. నాలుగు కోడ్స్ తీసుకొచ్చి కార్మికులను వెట్టి బానిసలుగా మార్చిందన్నారు. కార్మిక వర్గంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మూకుమ్మడిగా దాడి చేస్తున్నయన్నారు. ఈ మహాసభల్లో గత పోరాటాలను సమీక్షించుకొని భవిష్యత్తులో కార్మికులను విజయాల వైపు నడిపించే పద్ధతిలో కార్యచరణ రూపొందించుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ వర్కర్స్, నర్సయ్య, రాజేశ్వర్, బజాన్న, గ%శీ%గాదర్, దేవల్ల గ%శీ%గాదర్, చిన్నక్క, సువర్ణ, లతా, మమిడి. గ%శీ%గుబాయీ, దశరద్, మజీద్, తదితరులు పాల్గొన్నారు.

# వార్షిక పరీక్షలకు సర్వం సిద్ధం

## - మండల విద్యా వనరుల అధికారి

**సూర్య- బిక్కనూర్**



ఈనెల తొమ్మిదవ తేదీ నుండి ఒకటవ తరగతి నుండి 9వ తరగతి విద్యార్థులకు నిర్వహించ నున్న వార్షిక పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు, మండల విద్యా వనరుల అధికారి రాజా గంగారెడ్డి చెప్పారు. గురువారం మండలంలోని బాగీర్తి పల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను, అలాగే బక్క తండా ప్రాథమిక పాఠశాలలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ వార్షిక పరీక్షలు దగ్గర పడ్డ నేపథ్యంలో విద్యార్థిని విద్యార్థులు చక్కగా చదువుకొని పై చదువులకు వెళ్లాలని సూచించారు.

# వాహనాలను తనిఖీ చేసిన పోలీసులు

**సూర్య రెంజల్**



వాహనదారులకు సంబంధించిన ధ్రువ పత్రాలను మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లను చేసినట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. మండలంలోని సాటపూర్ చౌరస్తాలో గురువారం వాహనాలను తనిఖీ చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు వాహనదారులకు సంబంధించిన లైసెన్సు ధృపత్రాలు మరియు హెల్మెట్ మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులను తనిఖీల్లో చేపట్టినట్లు తెలిపారు. ద్విచక్ర వాహనాలను మైనర్ లకు ఇవ్వకూడదన్నారు. నడిపినట్లయితే తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు కూడా తీసుకోవడం జరుగుతుందన్నారు. తనిఖీ నిర్వహణలో పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# నాణ్యమైన వరి ధాన్యానికి ప్రభుత్వం మద్దతు ధర కల్పిస్తుంది

## - ఏపిఎం శ్రీనివాస్

**సూర్య,లింగంపేట్**



నాణ్యమైన వరి ధాన్యానికి ప్రభుత్వం మద్దతు ధర ఇస్తుం దని కొనుగోలు కేంద్రాల్లో నాణ్యమైన వరిని కొనుగోలు చేయాలని ఐకెపి ఎపిఎం చామంతుల శ్రీనివాస్ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. ఆయన గురువారం లింగంపేట్ మండల కేంద్రంలోని ఐకెపి కార్యాల యంలో వరి ధాన్యం నిర్వాహకులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి క్వింటాలుకు 2320 రూపాయలు ఏ గ్రేడ్ కు, 23 వందలు బి గ్రేడ్ కు,సన్న రకానికి 5 వందల బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు.వరి ధాన్యం 17 శాతం లోపు ఉండే విధంగా వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలి అన్నారు.కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు.మండలంలో ఇప్పటివరకు ఐకెపి నుండి కొనుగోలు కేంద్రాలు 5 ఉండేవి ప్రస్తుతం 21 కేంద్రాల్లో కొనసాగుతున్నట్లు తెలిపారు.ధాన్యం కొని రైస్ మిల్ కు పంపిన వెంటనే ఓపిఎంఎస్ పోర్టల్లో ఎంట్రీ చేసి 48 గంటల లోపు రైతుల ఖాతాలు డబ్బులు పడేవిధంగా చూడాలని అన్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో ఏపీయం స్వెప్ రాజేందర్,సీసీలు,వివో కమిటీ మెంబర్లు,ట్యాబ్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా వీడ్కోలు వేడుకలు

**సూర్య కామారెడ్డి టౌన్**

ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల, కామారెడ్డిలో చింతల బాలరాజు గౌడ్ మెమోరియల్ కళాశాల ఆడిటోరియంలో గురువారం వీడ్కోలు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ ఏడాది తృతీయ సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు పలుకుతూ, మొదటి సంవత్సర విద్యార్థులను ఆహ్వానిస్తూ నిర్వహించిన వేడుకలను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. విజయ్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె. కిష్టయ్య లు జ్యోతి ప్రజ్వల చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కళాశాలలో ప్రవేశించినప్పుడు ఎంత గర్వపడ్డారో అంతే నమ్మకంతో ఉన్నారని, కళాశాల మధుర స్మృతులు మదిలో పదిల పరుచుకొని జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, జీవితంలో కష్టాలు వచ్చినప్పుడు పరిష్కారం దిశగా ఆలోచించాలని, కష్టాలు వచ్చినప్పుడు కుంగిపోవద్దని ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్ళినప్పుడు అవే విజయానికి మూల మంత్రం అవుతాయని అన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్. కే కిష్టయ్య మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ఇంత గొప్పగా నిర్వహించటానికి ముందు నుండే విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా పని చేసినారు, అదేవిధంగా జీవితం కలర్ ఫుల్ గా ఉండాలంటే అంతే ప్రణాళిక బద్ధంగా పనిచేసినప్పుడు విజయతీరాలకు చేరుకోవచ్చని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఉర్రూతలూగించాయి. ఈ కార్యక్రమంలో అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.విశ్వప్రసాద్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ అంకం జయప్రకాష్, విభాగాధిపతులు డాక్టర్ దినకర్ చిన్న, శ్రీవల్లి, డాక్టర్ జి. శ్రీనివాసరావు, అధ్యాపకులు శ్రీలత, స్వాతి,ఏ శ్రీలత, వెన్నెల, రమణ తదితరులు పాల్గొన్నారు.






# ప్రజల అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తా

## - మైనార్టీ మండల అధ్యక్షుడు అఫ్రోజ్

**సూర్య,లింగంపేట్**

ప్రజల అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తు పార్టీకి కట్టుబడి ఉంటానని మైనార్టీ మండల అధ్యక్షుడు అఫ్రోజ్ అన్నారు.గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో లింగంపేట్ మండల,పట్టణ మైనార్టీ కమిటీని ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆదేశాలకు కట్టుబడి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తు మైనార్టీల అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తానని పేర్కొన్నారు.నన్ను మైనార్టీ మండల అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా నియమించిన ఎమ్మెల్యేకు మండల కార్యవర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండల మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ గా సలీం, జనరల్ సెక్రటరీగా మదర్ పాష,జైంట్ సెక్రెటరీగా సద్దాం, అడ్వైజర్ గా ఖదీర్,మైనార్టీ పట్టణ అధ్యక్షుడు ఇర్ఫాన్,వైస్ ప్రెసిడెంట్ గా ఫయాజ్,జనరల్ సెక్రెటరీగారియాజ్,జయింట్ సెక్రెటరీగా ఫెరోజ్, అడ్వైజర్ గా మజిత్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారగౌడ తెలిపారు. నూతనంగా ఎన్నుకోబడిన మైనారిటీ మండల,పట్టణ కార్యవర్గాన్ని కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పిసిసి మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి రఫీయొద్దిన్,పట్టణ అధ్యక్షుడు ప్రసాద్ గౌడ్,మండల యూత్ అధ్యక్షుడు సుప్పాల రాజు,మండల కోఆర్డినేషన్ కమిటీ మెంబర్ నగేష్,కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దశరత్ నాయక్, మండల యుత్ అధ్యక్షుడు రామకృష్ణ గౌడ్, కాంగ్రెస్ నాయకులు వంజరి ఎల్లమయ్య, దూరిశెట్టి అశోక్,షానూర్,మాజీ ఎంపిటిసి యాదల్,మండల మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

# నిరసనగా పాదయాత్ర చేపట్టిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య రెంజల్**

లోక్ సభలో అంబేద్కర్ పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై నిరసనగా పాదయాత్ర చేపట్టినట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్ అన్నారు. గురువారం రెంజల్ మండలంలోని దూపల్లి గ్రామ శివారు నుండి దండిగుట్ట, కళ్యా పూర్ గ్రామం వరకు పాదయాత్రను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జై భీమ్.. జై బాపూ... జై సంవిధాన్ నినాదంతో మండల కాంగ్రెస్ నాయకులతో పాదయాత్ర చేపడం జరిగిందన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బిఆర్ఎస్ మరియు బిజెపి పార్టీలు కాంగ్రెస్ ప్రభుత్వం పై తప్పుడు ప్రచారాలు చేయటం జరుగుతుందన్నారు. ఈ పాదయాత్ర కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు సాయిబాబా గౌడ్, సాయ రెడ్డి, జావిద్, రాములు, ధనుంజయ్, ఓడ్డెక్క మోహన్, బోధన యూత్ అధ్యక్షులు కార్తీక్ ,మండల అధ్యక్షులు కిరణ్, కిషన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎంఎల్ రాజు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# బీపీ, షుగర్ వ్యాధులు ఉన్నాయని ఆందోళన చెందవద్దు

## - సరైన ఆహారం నియమాలు పాటించాలి

| NCD SPECIAL SCREENING DRIVE 20Th FEB 25 TO 31 MAR 25 ( 40DAYS) REPORT UP TO 30-03-2025 | | | | | |
|---|---|---|---|---|---|
| PHC | Enrolled Over 30 | Screened HTN up to 30-03-2025 | % Screened for HTN in FY 2024-25 | Screened DM UP TO 30-03-2025 | % Screened for DM in FY 2024-25 |
| Bhiknoor(24*7 PHC) | 22093 | 17351 | 79 | 18432 | 83 |
| Rajeev Nagar (UPHC) | 15915 | 12537 | 79 | 13269 | 83 |
| Rajampet(PHC) | 14562 | 11399 | 78 | 11681 | 80 |
| Uthnoor(PHC) | 30977 | 23788 | 77 | 24803 | 80 |
| Lingampet(24*7 PHC) | 27503 | 20861 | 76 | 22386 | 81 |
| Machareddy(24*7 PHC) | 22743 | 17306 | 76 | 18648 | 82 |
| Nagireddypet(24*7 PHC) | 18525 | 14143 | 76 | 14833 | 80 |
| Nizamsagar(PHC) | 50054 | 37870 | 76 | 38568 | 77 |
| Annaram(PHC) | 11307 | 8462 | 75 | 8590 | 76 |
| Ramareddy(24*7 PHC) | 16639 | 12499 | 75 | 13398 | 81 |
| Peddakodapgal(24*7 PHC) | 41143 | 29636 | 72 | 30307 | 74 |
| Sadasivanagar(24*7 PHC) | 16602 | 11962 | 72 | 12445 | 75 |
| Birkur(24*7 PHC) | 29254 | 20713 | 71 | 21560 | 74 |
| Primary Health Centre, Jukkal | 30928 | 21958 | 71 | 24777 | 80 |
| Bibipet(24*7 PHC) | 36028 | 25058 | 70 | 24319 | 68 |
| Devanpally(PHC) | 31362 | 22005 | 70 | 22882 | 73 |
| Errapahad(PHC) | 27816 | 19533 | 70 | 20543 | 74 |
| Hanmajipet(24*7 PHC) | 27058 | 19005 | 70 | 21433 | 79 |
| Mathmal(PHC) | 26643 | 18583 | 70 | 19253 | 72 |
| Dongli(PHC) | 34669 | 23532 | 68 | 24901 | 72 |
| UPHC ISLAMPURA | 25712 | 17431 | 68 | 18258 | 71 |
| Grand Total | 556625 | 405632 | 73 | 425286 | 76 |

సూర్య ఎల్లారెడ్డి

### శారీరక వ్యాయామం తప్పనిసరి.

**- జిల్లా డిఎంహెచ్వో చంద్రశేఖర్**



కామారెడ్డి జిల్లా లోని అన్ని మండలాల్లో వేలాది మందిని బీపీ, షు సమస్యలు పట్టి పీడిస్తున్నాయి. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన నాన్ కమ్యూనికేబుల్ డీసీ జెస్ (ఎన్సీడీ) సర్వేలో ఈ విషయాలు వెలుగు చూడగా వారికి మందులను అందిస్తున్నారు. రక్తపోటుతో బాధపడుతున్న వారిలో ఎక్కువ శాతం మం ది 30 ఏళ్ల నుంచి 50 ఏళ్లలోపు వారే కావడం ఆందో ళన కలిగిస్తోంది. జిల్లాలో సుమారు 5 లక్షల 57వేల 626 మంది రక్తపోటు బాధితులు ఉన్నారు. వీరి ఆరోగ్య పరిస్థితి పలు సందర్భాల్లో ఇబ్బందికరంగా మారుతుంది. ఏ మాత్రం నిర్లక్ష్యం చేసినా గుండె సంబంధిత వ్యాధుల భారిన పడటంతో పాటు ప్రాణాంతకంగా మారవచ్చని వైద్యులు హెచ్చరిస్తున్నారు. దయాబెటిస్ (షుగర్)తోను అనేక మంది అవస్థలు పడుతున్నట్లు సర్వేలో తేలగా వారికి మందులు అందిస్తున్నారు ఇట్టి విషయంపై కామారెడ్డి జిల్లా డి ఎం హెచ్ ఓ. చంద్రశేఖర్ ను మంగళవారం సాయంత్రం చరవాణిలో వివరణ కోరగా అందుకు వెంటనే స్పందించిన డాక్టర్ చంద్రశేఖర్ జిల్లాలోని మండలాల వారిగా వివరాలను అందజేశారు కామారెడ్డిజిల్లాలోనీ మండలాలు, ఎల్లారెడ్డి, నిజాం సాగర్ , గాంధారి, లింగంపేట్, మాచారెడ్డి, సదాశివ నగర్ , పిట్లం, బిచ్కుంద, జుకల్, పెద్ద కొడప్ గల్, నాగిరెడ్డిపేట్, ఎర్రపాడ్, బిబిపేట్, ఉప కేంద్రాలైన అన్నారం, దేవనపల్లి, హనుమాజీపేట్, బీర్కూర్, బిక్నూర్, మత్తమాల్, డోంగ్లి, రాజంపేట, రాజీవ్ నగర్, పుత్నూనురు, ఆయా మండలాల్లోని గ్రామాల్లో ఏర్పాటు చేసిన సబ్ సెంటర్లో ఆరోగ్య పరీక్షలు నిర్వహించామని అవసరమైన మేరకు మందులు అందజేశామని ఆహార నియమాలను పాటించాలని తెలియజేశామని అన్నారు. అందులో 30 సంవత్సరాలు దాటిన యువతీ యువకులకు పరీక్షలు నిర్వహించామని తెలిపారు 30 సంవత్సరాల దాటిన వారు సుమారు 55 66 25 ఉన్నారని వారిలో బిపి, (హైపర్ టెన్షన్) గల వారు 405632, ఉన్నారని షుగర్( దయాబెటిస్) తో బాధపడేవారు 425266 వేల మంది బాధితులు ఉన్నట్లు కామారెడ్డి డిఎంహెచ్ఓ చంద్రశేఖర్ ఒక నివేదికను రూపొందించినట్లు తెలిపారు.. అధికారుల నివేదిక ద్వారా చాలా మంది తమకు షుగర్ టెస్టులకు యువత ధైర్యంగా ముందుకు రావడం సంతోషకరం అని హాయ్ ఆ ప్రభుత్వంలోని డాక్టర్లు ఈ విషయాన్ని బయటకు చెబుతున్నారు.

### లక్షల మంది రక్తపోటు బాధితులు.

**- ఎల్లారెడ్డి సూపర్డెంట్ డాక్టర్ రవీంద్ర మోహన్**



వైద్య ఆరోగ్యశాఖ నివేదిక ప్రకారం ఐదు లక్షల 55వేల 625 మంది రక్తపోటు,తో నాలుగు లక్షల 25 వేల 258 మంది దయాబెటిస్ ( షుగర్) తో బాధపడుతున్నట్లు తెలుస్తుంది బాధితుల్లో యువకులే అధికంగా వున్నట్లు అధికారిక గణాంకాలు తెలియజేస్తున్నాయి ఆయా నియోజకవర్గాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మరియు ఆరోగ్య సిబ్బంది బృందాలుగా గ్రామాల్లో కెళ్ళి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు యువకులు గతంలో భయపడేవారు. ఇప్పుడు అలా కాకుండా ధైర్యంగా ముందుకు వస్తున్నట్లు పరీక్షలు చేసుకోవడం కొరకు ముందుకు రావడం తో యువకులకు బిపి షుగర్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి తెలియజేస్తున్నారు వైద్యుల సూచన మేరకు వైద్యాధికారులు ఈ వ్యాధి గురించి మన జీవనశైలిపై ఆధారపడి ఉంటుందని పేర్కొంటున్నారు. వంశపారంపర్యంగా లేదా మానసిక ఒత్తిడి, జంక్ ఫుడ్ తీసుకోవడం, సరైన వ్యాయామం లేకపోవడం, పొగాకు, మద్యం వంటి వ్యసనాలతో పాటు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఆహారపు అలవాట్లను మార్చుకోకపోవడం వంటివి షుగర్ వ్యాప్తికి కారణాలుగా తెలుస్తోంది. పట్టణ వాసులతో పాటు గ్రామీణ ప్రాంత ప్రజల్లోనూ షుగర్ రోగులు ఉన్నట్లు సర్వేలో తెలుస్తోంది. ప్రస్తుతం వీరందరికి ప్రభుత్వం మందులు అందిస్తోంది.. వీరిలోను పట్టణ ప్రాంతాలకు చెందిన వారే అధికంగా ఉన్నా రు. కంప్యూటర్ సంబంధిత ఉద్యోగాలు చేసే వారితో పాటు, ప్రైవేట్ ఉద్యోగులు, ఉద్యోగాల వేటలో ఉంటూ ఒత్తిడికి లోనవుతున్న వారితో పాటు, ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ లేకపోవడం వంటివి వ్యాధి కి కారణమవుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో యాభై ఏళ్లు పైబడిన వారు ఎక్కువగా బీపీతో బాధపడుతున్నట్లు తేలింది. వీరందరిని గుర్తించిన వైద్య ఆరోగ్యశాఖ ప్రతీ నెల మందులను పంపిణీ చేస్తోంది.అని అన్నారు ఆహార నియమాలను. పాటించాలని చిన్నపాటి వ్యాయామాలు చేస్తే దయాబెటిస్ బిపి కంట్రోల్ లో ఉంటుందని ఎలాంటి ఆందోళనకు గురికా వద్దని వాళ్ళ సూచనలు చేస్తున్నట్లు తెలిపారు .

# జీవదాన్ హైస్కూల్లో ఘనంగా కేజీ గ్రాడ్యుయేషన్ వేడుకలు

## - శాస్త్రీయ నృత్యాలతో అలరించిన విద్యార్థినిలు - ముఖ్యఅతిథిగా ఆర్డిఓ మన్నె ప్రభాకర్





సూర్య ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి జీవదాన్ హై స్కూల్లో ప్రైమరీ విభాగంలో జీవదాన్ ఇన్ఫంటిఆ ప్రైమరీ, కేజీ గ్రాడ్యుయేషన్ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. కిండర్ గార్డెన్ విద్యను పూర్తిచేసుకున్న చిన్నారులు నల్లనికోటు, టోపీ ధరించి కేజీ పట్టాలను అందుకోవడానికి వేదిక పైకి రాగానే విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చప్పట్లతో స్వాగతం పలికారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆర్డీఓ మన్నే ప్రభాకర్, సీఎంఐ సొసైటీ అధ్యక్షులు పీయూస్ అలెక్స్, విశిష్ట అతిథి సీఎంఐ కౌన్సిలర్ జైక్, సీఐ రవీందర్ నాయక్, ఎస్సై మహేష్, పాఠశాల ప్రిన్సిపాల్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ జోబీష్ ఫాదర్,మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా, ఎల్లారెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రాంరెడ్డిలు చిన్నారులకు పట్టాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆర్డీఓ మన్నే ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవాలంటే క్రమశిక్షణ, అంకితభావం, పట్టుదల ముఖ్యమన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన శాస్త్రీయ, పాశ్చాత్య నృత్యాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మన్నే ప్రభాకర్, సీఎంఐ సొసైటీ అధ్యక్షులు పీయూస్ అలెక్స్, విశిష్ట అతిథి సీఎంఐ కౌన్సిలర్ జైక్, సీఐ రవీందర్ నాయక్, ఎస్సై మహేష్, పాఠశాల ప్రిన్సిపాల్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ జోబీష్ ఫాదర్,మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా, ఎల్లారెడ్డి మాజీ మార్కెట్ కమిటీ వెంకట్ రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.








### ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా వీడ్కోలు వేడుకలు

సూర్య కామారెడ్డి టౌన్

ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల, కామారెడ్డిలో చింతల బాలరాజు గౌడ్ మెమోరియల్ కళాశాల ఆడిటోరియంలో గురువారం వీడ్కోలు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ ఏడాది తృతీయ సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు పలుకుతూ, మొదటి సంవత్సర విద్యార్థులను ఆహ్వానిస్తూ నిర్వహించిన వేడుకలను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. విజయ్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె. కిష్టయ్య లు జ్యోతి ప్రజ్వల చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కళాశాలలో ప్రవేశించినప్పుడు ఎంత గర్వపడ్డారో అంతే నమ్మకంతో ఉన్నారని, కళాశాల మధుర స్మృతులు మదిలో పదిల పరుచుకొని జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, జీవితంలో కష్టాలు వచ్చినప్పుడు పరిష్కారం దిశగా ఆలోచించాలని, కష్టాలు వచ్చినప్పుడు కుంగిపోవద్దని ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్ళినప్పుడు అవే విజయానికి మూల మంత్రం అవుతాయని అన్నారు.

# ప్రజల అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తా

## - మైనార్టీ మండల అధ్యక్షుడు అఫ్రోజ్

సూర్య,లింగంపేట్

ప్రజల అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తు పార్టీకి కట్టుబడి ఉంటానని మైనార్టీ మండల అధ్యక్షుడు ఆఫ్రోజ్ అన్నారు.గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో లింగంపేట్ మండల,పట్టణ మైనార్టీ కమిటీని ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆదేశాలకు కట్టుబడి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తు మైనార్టీల అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తానని పేర్కొన్నారు.నన్ను మైనార్టీ మండల అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా నియమించిన ఎమ్మెల్యేకు మండల కార్యవర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండల మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ గా సలీం, జనరల్ సెక్రటరీగా మదర్ పాషా,జైంట్ సెక్రెటరీగా సద్దాం, అడ్వైజర్ గా ఖదీర్,మైనార్టీ పట్టణ అధ్యక్షుడు ఇర్ఫాన్,వైస్ ప్రెసిడెంట్ గా ఫయాజ్,జనరల్ సెక్రెటరీగారియాజ్,జయింట్ సెక్రెటరీగా ఫెరోజ్, అడ్వైజర్ గా మజిత్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారగౌడ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పిసిసి మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి రఫీయొద్దిన్,పట్టణ అధ్యక్షుడు ప్రసాద్ గౌడ్,మండల యూత్ అధ్యక్షుడు సుప్పాల రాజు,మండల కోఆర్డినేషన్ కమిటీ మెంబర్ నగేష్,కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దశరత్ నాయక్, మండల యుత్ అధ్యక్షుడు రామకృష్ణ గౌడ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.